ఈ-పేపర్ తెలుగు డైలీ | 8PM

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

శుక్రవారం 06 నవంబర్ 2026

తుఫాన్లు ఖతం.. మళ్లీ ఎండల దబిడిదిబిడే!

వర్షాలకు బ్రేక్..చలికి చెక్..తెలంగాణలో వేడి పెరిగే ఛాన్స్!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్,

నవంబర్ 06:రెండు తుఫాన్ల చల్లదనం ఇక గుడ్‌బై చెప్పనుంది. రేపు 7 నుంచి తెలంగాణలో పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతాయని ఐఎండీ అంచనా వేసింది. మరో పది రోజులు చెప్పుకోదగ్గ వర్షాలు లేవని, పొడి వాతావరణమే కొనసాగనుందని తెలిపింది. ఎల్‌నినో ఎఫెక్ట్‌తో ఈసారి చలి కూడా అంతగా ఉండకపోవచ్చని, నవంబర్ రెండో వారం నుంచి చలి తగ్గే సూచనలున్నాయని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.





ఓటరు లిస్టులో పేరు లేదా.. నో టెన్షన్.. మరో ఛాన్స్ ఉంది!



భారత్‌కు రష్యా దోస్తీ.. ఇజ్రాయెల్ భరోసా.. సర్వేలో ఆసక్తికర సంగతులు!




అమెరికా నగరాల్లో సోషలిస్టుల జోరు.. ట్రంప్ సాబ్ ఘాటు ఫైరు!



రీల్స్ చూస్తే చాలు.. జీతం ఇస్తామంటున్న కంపెనీ!

మురుగుదే.. మహా సామ్రాజ్యం!

- అంబర్ పేటలో యాడ చూసినా కంపు నీళ్లు!
- బస్తీల్లో దోమల ఖాందాన్!
- వందల కోట్ల ఎస్టీపీలు..వేలాది లీటర్ల మురుగు నీరు..!
- 339 ఎంఎల్‌డీకి తోడు మరో 212.50 ఎంఎల్‌డీ ప్లాంట్..
- శుద్ధి నీళ్ల లెక్కలెక్కడ?.. మురుగు కంపు తప్పదా?



ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, నవంబర్ 06:

అంబర్‌పేటలో ఏకంగా రూ.319 కోట్ల ఎస్టీపీ ప్లాంట్లు పెట్టినం. టోటల్ కెపాసిటీ 551.50 ఎంఎల్‌డీ.. కానీ బస్తీల్లో చూస్తే మురుగే రాజ్యమేలుతోంది..గీ లెక్కల మతలబు ఎవరు చెప్పాలె సార్లు అంటున్నరు జనం..బతుకమ్మకుంట దగ్గర మురుగు నీళ్లేమో నాలాలోకి పారుతున్నాయి. ఆక్సిజన్ లెవెల్స్ పడిపోయి నీళ్లన్నీ పాడైపోయినయ్. దోమల మోతతో ప్రజల బతుకులు సత్తనాష్ అవుతున్నాయి సార్లు..

అధికారుల సర్కస్

గత మార్చి 25న జలమండలి, జీహెచ్ఎంసీ ఆఫీసర్లు కలిసి రౌండ్లు కొట్టినోళ్లే. పైపులైన్లు పగిలినయ్ అని సర్టిఫికెట్ ఇచ్చి చేతులు దులుపుకున్నరు. శాశ్వత పరిష్కారం మాత్రం గాలికి వదిలేశిన్రు.కాగితాల మీద లెక్కలు కిరాక్‌గనే ఉన్నాయ్. కానీ నీళ్ల కంపు మాత్రం తగ్గట్లే. ఇన్‌లెట్-అవుట్‌లెట్ చిట్టా ఎక్కడ సార్లు..

వందల కోట్ల ఎస్టీపీలు..వేలాది లీటర్ల మురుగు నీరు..

కోట్ల రూపాయల ఎస్టీపీలు కట్టినం అంటారు, శుద్ధి నీళ్లు ఎక్కడికి పోతున్నయో ఎవరికీ తెలియదు. అంబర్‌పేటలో మాత్రం మురుగు కంపుతో జనం కిర్రాక్ అయిపోతున్నారు.. ఈ ప్రశ్నలకు జలమండలి, జీహెచ్ఎంసీ, కాలుష్య నియంత్రణ మండలి సమాధానాలు ఇవ్వాల్సిందే సార్లు..వందల కోట్ల ఎస్టీపీలు ఉన్నా.. అంబర్‌పేటకు మురుగు కష్టాలు ఎందుకు? శుద్ధి ప్లాంట్ల సామర్థ్యం కాగితాలకే పరిమితమా? లేక మురుగునీటి సేకరణ వ్యవస్థలోనే లోపాలున్నాయా?

ప్రజలకు దుర్వాసన నుంచి విముక్తి ఎప్పుడూ? అంటూ అంబర్ పేట పబ్లిక్ ప్రశ్నిస్తున్నరు సార్లు....



మల్లికార్జున నగర్‌లో దోస్తులదే జోరు.. గెలుపు జెండా ఎగరేసిన జగన్ టీమ్!

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, నవంబర్ 06

: బాగ్ అంబర్ పేట మల్లికార్జున నగర్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన చుక్క జగన్‌తో పాటు ఎస్. మహేష్ గౌడ్, ఎం. బాలశేఖర్, ఆర్. నాగచందర్ ముదిరాజ్, బోనం వెంకటరత్నం, బెజ్జగం వెంకటేశ్వర్లును రాష్ట్ర బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు గంధమల్ల ఆనంద్ గౌడ్ హృదయపూర్వకంగా అభినందించిండు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కాలనీ డెవలప్‌మెంట్‌కు ఫుల్ ఫోకస్ పెట్టాలని సూచించిండు.ఈ కార్యక్రమంలో పి. గోవర్ధన్ రెడ్డి, దత్తు ముదిరాజ్, ఆంజనేయులు, పి. నాగరాజు చారి, జి. మల్లేష్, ఎం. రోహిత్ రాజ్ గౌడ్, ఏ. కిరణ్ ముదిరాజ్, గోని రమేష్, హరి యాదవ్ తదితరులు పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.



వ్యక్తిగత బురద రాజకీయాలు బంద్ చేయాలె!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 06:

విప్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌పై నిరాధార ఆరోపణలు దుర్మార్గమని హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కనకాల శివాజీ కురుమ మండిపడ్డారు. బీఆర్ఎస్ నేత దూదిమెట్ల బాలరాజు యాదవ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకోవడాన్ని స్వాగతించారు. రాజకీయ విమర్శలు ఆధారాలతో ఉండాలే తప్ప, వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీస్తే చట్టపరంగా ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.



హైదరాబాద్‌కు గ్లోబల్ జాతర..వంద దేశాల చూపు భాగ్యనగరంపైనే!

హైటెక్స్‌లో మూడు రోజుల భారత్ సమ్మిట్..450 మంది అంతర్జాతీయ ప్రముఖులకు ఆహ్వానాలు!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 06:

భాగ్యనగరం మరో అంతర్జాతీయ వేదికకు రెడీ అవుతోంది. ఈ నెల 12, 13, 14 తేదీల్లో హైటెక్స్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో భారత్ సమ్మిట్ జరగనుంది. వంద దేశాల నుంచి ప్రతినిధులు, వివిధ రంగాలకు చెందిన 450 మంది ప్రముఖులు హాజరుకానున్నారు. కేంద్ర మంత్రులతో పాటు ఎంపీ శశి థరూర్ కూడా పాల్గొననున్నారు. దౌత్యం, ఆర్థిక సంబంధాలు, అంతర్జాతీయ భాగస్వామ్యాలపై మూడు రోజుల పాటు కీలక చర్చలు జరగనున్నాయి. ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షిస్తూ హైదరాబాద్ గ్లోబల్ హబ్‌గా మరోసారి సత్తా చాటేందుకు ఏర్పాట్లు జోరందుకున్నాయి.



గ్రాడ్యుయేట్ ఓట్ల వేటలో గులాబీ దండు.. ఇంటింటికీ సిద్ధార్థ భాయ్ టీమ్!

అంబర్‌పేటలో పట్టభద్రుల ఓటరు నమోదు జోరు..

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, నవంబర్ 06:

హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఆదేశాలతో అంబర్‌పేటలో బీఆర్ఎస్ దండు రంగంలోకి దిగింది. పార్టీ అంబర్ పేట డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టారు. అర్హులకు దరఖాస్తులు అందజేస్తూ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. పట్టభద్రుల ఓటే ప్రజాస్వామ్యానికి బలం.. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సిద్ధార్థ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆకుల మల్లేష్, నజయ్ ముదిరాజ్, బాలరాజ్, నరేష్ కుమార్, శ్రీశైంక్, కసిరెడ్డి పాల్గొన్నారు.



ఐదు పట్టణాల్లో ఇందిరమ్మ ఇళ్లకు గ్రీన్ సిగ్నల్.. పేదోళ్లకు డబుల్ ధమాకా!

రూ.204 కోట్లతో 2,400 ఫ్లాట్లు.. ఒక్కో ఇంటిపై రూ.5 లక్షల సర్కారు సబ్సిడీ!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 06

:తెలంగాణ సర్కారు ఇందిరమ్మ ఇళ్ల టవర్స్ పథకాన్ని మరో ఐదు పట్టణాలకు ఎక్స్‌టెండ్ చేసింది. నిజామాబాద్, వరంగల్, హన్మకొండ, నల్గొండ, మహబూబ్‌నగర్‌లో 480 చొప్పున మొత్తం 2,400 ఫ్లాట్లకు జీవో జారీ చేసింది. జీ ప్లస్ ఫైవ్ విధానంలో నిర్మాణాలు చేపట్టనుంది. ఒక్కో ఫ్లాట్ ఖర్చు రూ.8.50 లక్షలు కాగా, అర్హులకు రూ.5 లక్షల సబ్సిడీ, లబ్ధిదారుల వాటా గరిష్ఠంగా రూ.3.50 లక్షలు. మొత్తం ప్రాజెక్టుకు రూ.204 కోట్లు కేటాయించింది. దరఖాస్తులు, అర్హతలు, లాటరీ బాధ్యతలు హౌసింగ్ బోర్డుకు అప్పగించింది.



జర్నలిస్టుల హక్కుల కోసం జంగ్‌కు రెడీ కావాలె!

మామిడి సోమయ్య పిలుపు..కుత్బుల్లాపూర్‌లో నూతన కమిటీ ఎన్నిక

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 06

:జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం టిడబ్ల్యూజేఎఫ్ నిరంతరం పోరాడుతుందని రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య స్పష్టం చేశారు. శుక్రవారం సూరారంలోని అంబేద్కర్ భవన్‌లో జరిగిన కుత్బుల్లాపూర్ నాలుగో మహాసభలో ఆయన మాట్లాడుతూ.. ఇళ్ల స్థలాలు, అక్రెడిటేషన్లు, హెల్త్ కార్డుల సాధనకు సర్కారు నిర్లక్ష్యంపై సమరానికి జర్నలిస్టులంతా ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. ఏ పార్టీకి, ఏ పత్రికకు కొమ్ముకాయని.. జర్నలిస్టుల పక్షాన నిలిచే సంఘమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అంగూరు గోవిందరావు అధ్యక్షుడిగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్‌తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

ఇయ్యాల్టి న్యూస్
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/

అమెరికా మార్కెట్లు ధమాల్..



దలాల్ స్ట్రీట్‌లో దీపావళి ధమాల్!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 06:

అమెరికా, ఆసియా మార్కెట్లు కుదేలైనా మన దలాల్ స్ట్రీట్ మాత్రం జోష్‌లో దూసుకెళ్లింది. సెన్సెక్స్ 1,718 పాయింట్లు ఎగబాకి 81,028కు, నిఫ్టీ 493 పాయింట్లు పెరిగి 25 వేల మార్కు దాటింది. విదేశీ పెట్టుబడుల వరద, క్రూడాయిల్ ధరల తగ్గుదల, కంపెనీల లాభాలు మార్కెట్‌కు బూస్ట్ ఇచ్చాయి. వరుసగా ఏడో రోజూ లాభాలే.. ఇన్వెస్టర్లకు పండగే పండగ..



మెట్రో పాస్ ధరకు కత్తెర..

ప్రయాణికులకు సర్కారు తీపి ఖబర్!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 06:

హైదరాబాద్ ప్రయాణికులకు ప్రభుత్వం దీపావళి గిఫ్ట్ ఇచ్చింది. మెట్రో, ఆర్టీసీ ఉమ్మడి నెలవారీ పాస్ ధర రూ.8,500 నుంచి రూ.4 వేలకు తగ్గించింది. రోజువారీ పాస్ రూ.400 నుంచి రూ.275కు దించింది. నవంబర్ 8 నుంచి కొత్త ధరలు అమల్లోకి వస్తాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఒకే కార్డు.. రెండు ప్రయాణాలు.. జేబుకు తక్కువ భారం.. పబ్లిక్ ట్రాన్స్‌పోర్టుకు ఎక్కువ ఆదరణ..

నీళ్లున్నా ఎత్తలేరు..

రేవంత్ సర్కారుపై హరీష్ రావు ఫైర్!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 06:



రాష్ట్రంలో కరువు ప్రకృతి తెచ్చింది కాదు.. కాంగ్రెస్ సర్కారు తెచ్చిందంటూ హరీష్ రావు ఘాటు విమర్శలు చేశారు. ఇది అతివృష్టి, అనావృష్టి కాదు.. రేవంత్ వృష్టి అంటూ సెటైర్ వేశారు. దేవాదులలో 60 టీఎంసీలు ఎత్తే అవకాశం ఉన్నా 18 టీఎంసీలకే పరిమితమయ్యారని ఆరోపించారు. శ్రీశైలం నీళ్లను వాడుకోవడంలోనూ ఫెయిల్ అయ్యారని మండిపడ్డారు. రేపటి అసెంబ్లీలో ఆధారాలతో సర్కారు వైఫల్యాలు బయటపెడతామని హెచ్చరించారు.



పోలీసోళ్ల హెల్త్‌కు డిజిటల్ కవచం..

ఫిట్ కాప్‌తో ఫిట్‌నెస్ పహారా!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 06:

డ్యూటీ టెన్షన్లలో ఆరోగ్యం మరిచిపోతున్న పోలీసులకు గుడ్ న్యూస్.. డీజీపీ సీవీ ఆనంద్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఫిట్ కాప్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రత్యేక యాప్‌లో 90 వేల మందికి పైగా పోలీసుల ఆరోగ్య వివరాలు నమోదు చేయనున్నారు. షుగర్, బీపీ, బరువు, జీవనశైలి ఆధారంగా ఆరోగ్య ముప్పును గుర్తించి వైద్య సాయం, కౌన్సెలింగ్ అందిస్తారు. పోలీసోళ్లు ఫిట్‌గా ఉంటేనే ప్రజలకు సేవలు హిట్ అన్నదే లక్ష్యం!



అక్రమ సంబంధం.. భర్తకు మృత్యుశాసనం.. భార్య, ప్రియుడు పరారీ!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 06: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. గొల్లబుద్ధారం తండాలో అజ్మీర చందు హత్యకు గురయ్యాడు. భార్య పావని, ఆమె ప్రియుడు సంతోష్ కలిసి ఇంట్లోనే హత్య చేసినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది. అనంతరం మృతదేహాన్ని ఎడ్లబండిపై తరలించి చికెన్‌పల్లి సమీపంలో పడేసి పరారయ్యారని పోలీసులు గుర్తించారు. నిందితుల కోసం గాలింపు ముమ్మరం చేశారు. అక్రమ సంబంధం నేపథ్యంలోనే హత్య జరిగినట్లు ప్రాథమిక సమాచారం.



ఓటరు లిస్టులో పేరు లేదా.. నో టెన్షన్.. మరో ఛాన్స్ ఉంది!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 06:

ఓటర్లకు కేంద్ర ఎన్నికల సంఘం గుడ్ న్యూస్ చెప్పింది. ఎస్ఐఆర్ ముసాయిదా జాబితాలో పేరు గల్లంతైన అర్హులకు తుది జాబితాలో చేరేందుకు మరో అవకాశం కల్పించింది. గైర్హాజరు, చిరునామా మార్పు, మరణించినట్లు పొరపాటు నమోదు, డూప్లికేట్ పేర్లతో తొలగించినవారు నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకోవచ్చు. పోలింగ్ కేంద్రాలు, స్థానిక సంస్థల కార్యాలయాల్లో జాబితాలు ప్రదర్శించనున్నారు. ఓటు హక్కు మిస్ కాకుండా ఇప్పుడే అలర్ట్ అవ్వాలె!

బతికుండగానే స్మశానానికి..

రాకేష్ కుటుంబానికి ఆశ్రయం కరువు!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 06:

రాజన్న సిరిసిల్ల జిల్లాలో మానవత్వాన్ని ప్రశ్నించే ఘటన కలచివేస్తోంది. తీవ్ర అనారోగ్యంతో ప్రాణాలతో పోరాడుతున్న రాకేష్‌కు అద్దె ఇంట్లో ఆశ్రయం నిరాకరించడంతో కుటుంబం వేములవాడ వైకుంఠధామానికి చేరింది. అక్కడే అతడికి ఆశ్రయం కల్పించి సేవలు చేస్తున్నారు. బతికుండగానే స్మశానంలో బతుకుబండిని లాగాల్సి వస్తోందంటూ కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. మెరుగైన వైద్యం, నివాసం, ఆర్థిక సాయం అందించాలని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను వేడుకుంటున్నారు.





ఆధార్ పక్కన పెట్టి ఓటరు కార్డా?.. రాహుల్ గాంధీ ఘాటు వార్నింగ్!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 06:

సంక్షేమ పథకాలకు ఆధార్ బదులు ఓటరు కార్డు అనుసంధానం చేయాలన్న ప్రతిపాదనపై రాహుల్ గాంధీ ఫైర్ అయ్యారు. పేదల పెన్షన్లు, సంక్షేమ పథకాలను ఓటు హక్కుకు ముడిపెట్టడం ప్రజల ప్రాథమిక హక్కులపై దాడి అంటూ మండిపడ్డారు. ఓటరు జాబితాలో అవకతవకలతో అధికారాన్ని శాశ్వతం చేసుకోవాలన్న కుట్ర ఉందని ఆరోపించారు. పేదవాడి హక్కును ఓటరు కార్డుకు బానిస చేయనివ్వబోమని ఎక్స్ వేదికగా హెచ్చరించారు.



సోనియా ఓటరు కార్డు వివాదం.. నవంబర్ 18కు కోర్టు వాయిదా!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 06

: సోనియా గాంధీ పౌరసత్వం కంటే ముందే ఓటరు జాబితాలో పేరు నమోదైందన్న వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు ఫిర్యాదుదారుడికి అదనపు ఆధారాలు సమర్పించేందుకు అనుమతించింది. 1980 ఓటరు జాబితాలో పేరు చేరిందని, 1983లో పౌరసత్వం పొందారని ఫిర్యాదుదారు ఆరోపిస్తున్నారు. సోనియా తరపు న్యాయవాదులు ఈ ఆరోపణలను రాజకీయ ప్రేరేపితమైనవిగా ఖండించారు. తదుపరి విచారణ నవంబర్ 18కు వాయిదా పడింది.

భారత్‌కు రష్యా దోస్తీ.. ఇజ్రాయెల్ భరోసా.. సర్వేలో ఆసక్తికర సంగతులు!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 06:



అంతర్జాతీయ సంక్షోభాల్లో భారత్‌కు అండగా నిలిచే దేశాలపై నిర్వహించిన సర్వే ఆసక్తికరంగా మారింది. ఇండియా-ఇజ్రాయెల్ సెంటర్ అధ్యయనంలో రష్యా తొలి స్థానంలో నిలవగా, ఇజ్రాయెల్‌కు కూడా భారీ మద్దతు లభించింది. రక్షణ, సాంకేతికత, వ్యవసాయ రంగాల్లో ఇజ్రాయెల్ సహకారమే ఈ నమ్మకానికి కారణమని సర్వే వెల్లడించింది. అమెరికా, ఫ్రాన్స్, యూఏఈ, సింగపూర్ కంటే ఇజ్రాయెల్‌పై విశ్వాసం ఎక్కువగా ఉందని అధ్యయనం పేర్కొంది.

అమెరికా నగరాల్లో సోషలిస్టుల జోరు.. ట్రంప్ సాబ్ ఘాటు ఫైరు!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 06:

అమెరికాలో డెమోక్రటిక్ సోషలిస్ట్ అభ్యర్థులు కీలక నగరాల్లో మేయర్లుగా గెలవడంపై అధ్యక్షుడు ట్రంప్ స్పందించారు. వారి విధానాలతో నగరాలు, రాష్ట్రాలు నష్టపోతాయని హెచ్చరించారు. ఎన్నికల నిర్వహణపైనా అనుమానాలు వ్యక్తం చేశారు. లాస్ ఏంజిల్స్ ఎన్నికలు నిరాశాజనకంగా జరిగాయని వ్యాఖ్యానించారు. మార్పు కోరుకునే సమయానికి పరిస్థితులు చేయి దాటిపోతాయని ట్రంప్ చేసిన వ్యాఖ్యలు అమెరికా రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేపాయి.



కర్మభూమి ఎక్స్‌ప్రెస్‌లో అగ్నికీలలు.. నాలుగు బోగీలకు మంటలు!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 06

పంజాబ్‌లో కర్మభూమి ఎక్స్‌ప్రెస్‌కు అగ్నిప్రమాదం ముప్పు తెచ్చింది. అమృత్‌సర్ నుంచి న్యూ జల్పాయ్‌గురి వెళ్తున్న రైలు సరాయ్ బంజారా స్టేషన్ సమీపంలో ఉండగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఐదో బోగీలో మొదలైన మంటలు మరో మూడు బోగీలకు వ్యాపించాయి. ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. రైల్వే సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ప్రాణనష్టం, గాయాలు జరిగినట్లు సమాచారం లేదు. షార్ట్ సర్క్యూట్ కారణమా? అన్న కోణంలో దర్యాప్తు సాగుతోంది.




ట్రెండింగ్, క్రైం
ఇయ్యాల్టి న్యూస్
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/

రోహిత్ ఎలిమినేషన్‌తో రచ్చ రచ్చ.. రీఎంట్రీకి ఫ్యాన్స్ పట్టుబట్టుడు!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబరు 06:

బిగ్‌బాస్ పదో సీజన్‌లో రోహిత్ ఎలిమినేషన్ దుమారం రేపుతోంది. టాప్ ఓటింగ్‌లో ఉన్నోడిని ఎట్లా పంపిస్తరంటూ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో మూడు రోజులుగా యుద్ధమే చేస్తున్నారు. లక్షల ట్వీట్లు, సమీక్షకుడి పోస్టుకు ఇరవై వేల కామెంట్లు, షో బంద్ చేస్తమంటూ నలభై వేల మందికి పైగా స్పందించారనే ప్రచారం నడుస్తోంది. దీపావళి స్పెషల్‌గా రోహిత్ రీఎంట్రీ ఉంటుందా? ప్రతీకార టాస్కుతో త్రిగుణ్‌కు షాక్, వర్షిణికి సేవ్ చేసే పవర్ ఇస్తరా? అన్నది హాట్ టాపిక్. అయితే రీఎంట్రీపై అధికారిక ప్రకటన మాత్రం రాలేదు.





సముద్రం ఒడిలో మానస.. సూరీడు సాక్షిగా సేదతీరుడు!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబరు 06:

సముద్రపు ప్రశాంత అలల్లో మానస చౌదరి మస్త్ మూడ్‌లో కనిపించింది. తడి జుట్టు, మృదువైన చిరునవ్వుతో నడుములోతు నీటిలో నిలబడి సేదతీరింది. అస్తమించే సూరీడి బంగారు కాంతులు, నీలి ఆకాశం మధ్య ఆమె బీచ్ అందాలు ఫొటోకు అదిరే నేచురల్ గ్లామర్ తెచ్చాయి.





పెళ్లిలో పీక్స్ డాన్సు..

ఒడిలో వధూవరులు, చుట్టూ నవ్వులే !

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబరు 06:

బెంగాలీ పెళ్లిలో నయా డాన్సు చూసి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. ఇద్దరు మహిళలు వధూవరులను చెరో ఒడిలో కూర్చోబెట్టుకుని డప్పుల దరువుకు గుండ్రంగా తిరుగుతూ అదిరిపోయే స్టెప్పులేశారు. చుట్టూ బంధువులు, పిల్లలు నవ్వులతో సందడి చేశారు. ఇది బెంగాలీ సంప్రదాయమా? సంతాల్ గిరిజన ఆచారమా? అంటూ సోషల్ మీడియాలో చర్చ షురూ అయింది. పెళ్లికొడుకు పరిస్థితి ఏందబ్బా అంటూ నెటిజన్లు ఫన్నీ కామెంట్లతో రచ్చ చేస్తున్నారు. వీడియో మాత్రం ఫుల్ వైరల్!

కోట్లు సంపాదించినా పాత బండే ముద్దు.. భీమ్స్ సింప్లిసిటీకి సలాం!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబరు 06



:సినిమాలతో కోట్లు సంపాదిస్తున్నా భీమ్స్ సిసిరోలియో స్టైల్ మాత్రం సాదాసీదా! లగ్జరీ కార్లు పక్కనపెట్టి, తండ్రి వాడిన పాత బైక్‌పైనే హైదరాబాద్ రోడ్ల మీద దూసుకుపోతున్నాడు. తాజాగా అన్నపూర్ణ స్టూడియోకు అదే బండిపై రావడంతో అందరూ ఆశ్చర్యపోయారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలన్నట్టుగా తండ్రి జ్ఞాపకాన్ని గుండెల్లో పెట్టుకుని తిరుగుతున్న భీమ్స్ నిరాడంబరతకు నెటిజన్లు ఫిదా అవుతున్నారు. ఫిలింనగర్‌లో ఇప్పుడు ఇదే హాట్ టాపిక్!

జార్జియా స్టైల్‌కు జబర్దస్త్ షాక్.. ఫ్యాషన్‌లో ఫుల్ జోష్!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబరు 06

:తెల్లటి బ్రాలెట్, ప్రింటెడ్ డెనిమ్ మినీ స్కర్ట్‌లో జార్జియా ఆండ్రియాని అదరగొట్టింది. తాజా స్టూడియో ఫొటోలో తనదైన స్టైలిష్ లుక్‌తో ఆత్మవిశ్వాసం ప్రదర్శించింది. మోడ్రన్ ఫ్యాషన్‌కు గ్లామర్ టచ్ ఇచ్చి నెట్టింట నయా చర్చకు తెరలేపింది.

రీల్స్ చూస్తే చాలు.. జీతం ఇస్తామంటున్న కంపెనీ!



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబరు 06:

రోజంతా ఫోన్లో రీల్స్ చూస్తూ స్క్రోలింగ్ చేస్తుంటారా? అయితే ఇదిగో మీకోసం నయా జాబ్! ఉదయ్‌పూర్‌కు చెందిన ఇన్‌ఫ్లూయిష్ కంపెనీ డూమ్‌స్క్రోలర్ పోస్టుకు అభ్యర్థులను వెతుకుతోంది. ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్ వీడియోలు, ట్రెండింగ్ కంటెంట్ గుర్తించి కంపెనీకి చెప్పడమే పని. ఆసక్తి ఉన్నోళ్లు కంపెనీ వీడియో కింద హాయ్ అని కామెంట్ చేయాలట. ఇప్పటికే పదకొండు వేల మందికి పైగా దరఖాస్తు లింక్ కోరినట్లు కంపెనీ చెబుతోంది. జీతం ఎంతన్నది మాత్రం ఇంకా సస్పెన్స్! రీల్స్ అలవాటును ఆదాయంగా మార్చుకునే ఛాన్సన్నమాట!

అద్దె పోర్షన్‌లో అరాచకం..

కాళ్లు చేతులు కట్టేసి యువతిపై అఘాయిత్యానికి యత్నం!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబరు 06:

దుండిగల్‌లో దారుణం కలకలం రేపింది. ఇంట్లో ఎవరూ లేని టైమ్ చూసి పక్క పోర్షన్‌లో ఉండే క్యాబ్ డ్రైవర్ యువతిని బలవంతంగా గదిలోకి లాక్కెళ్లి, కాళ్లు చేతులు కట్టేసి లైంగిక దాడికి యత్నించినట్లు సమాచారం. ప్రతిఘటించడంతో పగిలిన బాటిల్‌తో చంపేస్తానని బెదిరించాడట. ఇంతలో అక్కడికి వచ్చిన మేనత్త కేకలు వేయడంతో స్థానికులు నిందితుడిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. బాధిత కుటుంబం ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. అసలు కుట్ర ఏంది? ముందస్తు ప్లాన్ ఉందా? అన్నది దర్యాప్తులో తేలాల్సి ఉంది.





మెగా ఇంట్లో శుభకార్యం.. సాయి దుర్గా తేజ్ ఎంగేజ్‌మెంట్ ధూంధాం!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబరు 06:

మెగా ఫ్యామిలీలో పెళ్లి సందడి మొదలైంది. నటుడు సాయి దుర్గా తేజ్, కిరణ్‌ల నిశ్చితార్థం హైదరాబాద్ హిల్టన్ జీనోమ్ వ్యాలీ రిసార్ట్‌లో నిరాడంబరంగా జరిగింది. చిరంజీవి, రామ్‌చరణ్, అల్లు అర్జున్ సహా కొణిదెల, అల్లు కుటుంబ సభ్యులు ఒకేచోట చేరి కొత్త జంటను ఆశీర్వదించారు. నాగబాబు, వరుణ్ తేజ్, నిహారికతో పాటు సినీ ప్రముఖులు కూడా సందడి చేశారు. డిసెంబర్ పదో తేదీన హైదరాబాద్‌లో పెళ్లి ముహూర్తం ఖరారైనట్లు సమాచారం. మెగా అభిమానులకు ఇది పండగ లాంటి వార్తే!

నికితా దత్తా నయా నవాబీ లుక్.. అదిరే ఎంబ్రాయిడరీ లీవి!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబరు 06:రంగురంగుల ఎంబ్రాయిడరీ దుస్తుల్లో నికితా దత్తా అందాల జల్వా చూపించింది. చేతులు జోడించి హుందాగా నిలబడుతూ, ఆకుపచ్చ అంచుల వస్త్రంతో రాయల్ లుక్ ఇచ్చింది. వెనక్కి దువ్విన జుట్టు, పొడవాటి చెవిపోగులతో ఆమె అందం చూసి ఫ్యాషన్ అభిమానులు ఫిదా అవుతున్నారు.

ON BEHALFOF RRR MEDIA PVT LIMITED ..2-3-606/49/4.. PATELNAGER.. AMBER PET, HYDERABAD, TELNGANA.. 500013,
EDITOR: RAMANRAJU RATHNA, RNI NO TG/2024/1093.. email:ramannews9@gmail.com..phon 9949152838, 7013794396